

ధారూరు, ఆగస్టు 23: ధారూరు స్టేషన్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన డీకే తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం డీకే తండా గిరిజనులు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, బాల్‌రాజ్, జైందర్, రాములు, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు...



తాండూరు, ఆగస్టు 23: శ్రావణమాస మూడో శుక్రవారాన్ని పురస్కరించుకొని తాండూరులో అమ్మవారి ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాల్లో పూజారులు ప్రత్యేక అలంకరణ చేశారు. గంజ్‌లోని రేణుకా ఎల్లమ్మకు వేప కొమ్మలతో ప్రత్యేక అలంకరణ చేయగా వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి భక్తులు మల్లెలతో అలంకరించి కుంకుమార్చన చేశారు.

### షాపుల బహిరంగ వేలానికి

## దరఖాస్తుల ఆహ్వానం

దోమ/పరిగి,ఆగస్టు 23: పరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సముదాయంలో గల 12 షాపులను అద్దెకు ఇవ్వడానికి గాను బహిరంగ వేలం వేయాలని నిర్ణయించినట్లు పరిగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.షాపు ఒక్కంటికి నెలకు 3200 రూపాయలుగా కలెక్టర్ ఆమోదంతో అద్దె నిర్ణయించడంతో పాటుగా అడ్వాన్సు 25000 రూపాయలు నిర్ణయించిట్లు ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గల వారు పరిగి మండలంలోని గ్రామీణ ప్రాంత వ్యక్తులు వేలం దరఖాస్తు నమూనా, వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు మండల పరిషత్ కార్యాలయం నుంచి పొంది శనివారం నుంచి సెప్టెంబర్ నెల నాలుగో తేదీ సాయంత్రం 3 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు.సెప్టెంబర్ 5 ఉదయం 11 గంటల 30 నిమిషాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## పరమేశ్వర దేవాలయంలో చోరీ



బొంరాస్‌పేట, ఆగస్టు 23 : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీ పరమేశ్వర దేవాలయంలో దొంగతనం జరిగింది. గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు దేవాలయంలోని హుండీని పగులగొట్టి భక్తులు సమర్పించిన నగదు, ఇతర కానుకలను ఎత్తుకెళ్లారు. ఉదయం ఆలయ పూజారి శాంతుకుమార్ వచ్చి హుండీని చూసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ అంజిలయ్య, సభ్యులు రాములు, కేశవులు, శ్రీనివాస్, నర్సింహులు గ్రామస్తులు వెళ్లి హుండీని పరిశీలించారు. చోరీ జరిగిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చైర్మన్ అంజిలయ్య తెలిపారు.

## బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత



ధారూరు,ఆగస్టు 23; సీఈఈఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేసినట్లు ధారూరు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ధారూరు మండలం నాగారం గ్రామానికి చెందిన నీరటి శ్రీనివాస్ బంధువుల పెళ్లికి పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి వెళ్లాడు. అక్కడ ఫోను పోగొట్టుకోవడంతో ధారూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఈఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడు శ్రీనివాస్‌కు అందించారు.ఈ సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు మొబైల్ ఫోన్లు అమ్మితే కొనుగోలు చేయవద్దని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బషీరాబాద్, ఆగస్టు 23 : హార్టికల్చర్ కింద మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసు కోవాలని బషీరాబాద్ ఎంపీడీవో గాలి యాదయ్య లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని బహూద్దుర్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు డ్రైడే, పచ్చదనం, పరిశుభ్రత, క్యాటిల్ షెడ్‌ల నిర్మాణాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ హార్టికల్చర్ కింద మంజూరైన పండ్ల తోటలు, పామాయిల్ యూనిట్లను లబ్ధిదారులు గ్రౌండ్ చేసుకోవాలని వారి ఇంటి వెళ్లి మోటివేట్ చేశారు. వచ్చిన అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి వారంలో ఒకరోజు డ్రై డేని పాటించాలని పేర్కొన్నారు. ఇంటి ముందు పశువులను కట్టేసిన రైతులతో మాట్లాడుతూ పొలంలో క్యాటిల్ షెడ్ నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా డబ్బులు ఇస్తుందని తెలిపారు. అలా నాలుగు కుటుంబాలను గుర్తించారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయ కూడదని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రం ఉంచుకోవాలని అప్పుడే గ్రామం శుభ్రంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. ఎంపీడీవో వెంట ఉపాధి హామి ఈసీ నర్సింహారెడ్డి, టీఏ శ్యామ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.


**బషీరాబాద్ ఎంపీడీవో గాలి యాదయ్య**



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

### బీఎల్‌వోల విధుల నుంచి

## మినహాయింపు ఇవ్వాలి



తహసీల్దార్ కిషన్‌కు లేఖను అందిస్తున్న ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు

పెద్దేముల్, ఆగస్టు 23: పంచాయతీ కార్యదర్శులకు బీఎల్‌వో (బూత్ లెవల్ ఆఫీసర్) ప్రత్యేక విధుల నుంచి మినహాయింపును ఇవ్వాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ కె. కిషన్‌కు లేఖను అందించారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, ఏ జిల్లాలో లేని విధంగా గత వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లాలో ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు బీఎల్‌వో విధులను అప్పగించారన్నారు.గతంలో గ్రామాల్లో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, వీఆర్‌వోలు, వీఆర్ఏలు బీఎల్‌వోల విధులు నిర్వహించే వారని,వారిని కాదని పంచాయతీ కార్యదర్శులకు బీఎల్‌వో విధులను అప్పగించడం సరికాదన్నారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు పనిభారం ఎక్కువగా ఉందని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ పెద్ద మనసుతో ఆలోచించి బీఎల్‌వోల విధుల నుంచి పంచాయతీ కార్యదర్శులను మినహాయించాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు వేడుకొన్నారు.కార్యక్రమంలో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు రమేశ్‌కుమార్, మల్లికార్జున్, సంజీవ్ కుమార్, శ్రావణ్ కుమార్, మొగులేశ్, చంద్రప్ప, బలరాం, ఆనంద్, రుస్తుం, చంద్రశేఖర్, నాగరాణి, ఇంద్రజ, సుశీల, రజిత పాల్గొన్నారు.

### సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌నాయక్



కులకచర్ల, ఆగస్టు 22 : వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేనా అధ్యక్షుడిగా కులకచర్ల మండలం దాస్యనాయక్‌తండా గ్రామానికి చెందిన జటావత్ శంకర్‌నాయక్, కులకచర్ల మండల సేవాలాల్ సేనా కన్వీనర్‌గా కులకచర్ల మండలం గోరిగడ్డతండాకు చెందిన అంగూర్‌నాయక్ ఎన్నికయ్యారు. సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యాసంజూనాయక్ చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గిరిజనుల అభివృద్ధికి వివిధ కార్య క్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

తాండూరు రూరల్, ఆగస్టు 23 : పురుగులు మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. తాండూరు మండలం, జినుగుర్తి గ్రామానికి చెందిన నీలగిరి కృష్ణ కుమార్ (30)కి మద్యం తాగే అలవాటు ఉంది. పెండ్లి అయి సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు కావడంలేదనే మనస్తాపానికి గురయ్యాడు. గురువారం రాత్రి పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన నారాయణకు ఫోన్‌లో చెప్పాడు. ఈ విషయాన్ని మృతుడి తల్లి నీలగిరి లక్ష్మికి సమాచారం ఇచ్చాడు. అప్పటికే కృష్ణకుమార్ అపస్మారక స్థితికి చేరుకున్నాడు. హుటాహుటిన చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా దవాఖానాకు తరలిం చారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



తయారు చేసిన చిత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కులకచర్ల, ఆగస్టు 23: మండల పరిధిలోని ఇప్పాయిపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. చంద్రయాన్-3 గురించి విద్యార్థులతో నమూ నాను చిత్రీకరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంపిక చేశారు. శాస్త్రవేత్తలు అంతరిక్ష పరిశోధనలు చేసే పద్ధతుల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి పాండురంగయ్య, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యామ్‌సుందర్, యాదయ్య, మహిమూద్ పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ రాములు

దోమ, ఆగస్టు 23 : కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు, బొంపల్లి మాజీ ఎంపీటీసీ రాములు హెచ్చరించారు. గురువారం ధర్నా నిర్వహించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యాలు చేశానని శుక్రవారం బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి సోషల్ మీడియా వేదికగా తాను భూ కబ్జా చేశానని తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. కచ్చితమైన ఆధారాలతో ముందుకు రావాలని సవాల్ చేశాడు. బొంపల్లి మాజీ సర్పంచ్‌గా ఉన్న సురేశ్ కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేసి కాంగ్రెస్ గూటికి చేరి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ధ్వజమె త్తాడు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు రామన్నమాదిగ,నాయకులు మోయిన్ పాషా, వెంకటయ్య, గౌసొద్దీన్, ప్రవీన్‌కుమార్, శ్రీనివాస్, నర్సింహులు ఇబ్రహీం పాల్గొన్నా రు.



కులకచర్ల, ఆగస్టు 23 : ప్రభుత్వం ద్వారా గీతకార్మికులకు అందించే కాటమయ్య రక్షణ కిట్ల వాడకంపై అవగాహన కల్పిస్తున్నామని ట్రైనర్ యశ్వంత్, ఎక్సైజ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కాళమ్మ దేవాలయం దగ్గర గీతకార్మికులకు కాటమయ్య రక్షణ కిట్‌లపై గీతకార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కుల కచర్ల మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాలె కృష్ణయ్యగౌడ్, శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు

## గ్యాస్ లీకైన ఘటనలో ఇద్దరికి గాయాలు..

బషీరాబాద్, ఆగస్టు 23 : గ్యాస్ లీకై ఇద్దరికి గాయాలైన సంఘటన రెడ్డిఘణపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన దేవప్ప ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ అవుతుందని ఇంటి పక్కన్న ఉన్న మూగ్దంను పిలిచి పరీక్షించమన్నాడు. దీంతో మూగ్దం ఇంట్లోకి వెళ్లి ఒక్కసరిగా లైటర్ వెలిగించడంతో అప్పటికే గ్యాస్ లీకై వ్యాపించడంతో మంటలు చెలరేగాయి. మూగ్దం మంటల్లో చిక్కుకోవడంతో దేవప్ప అతడిని లాగేందుకు వెళ్లడంతో ఇద్దరికీ గాయాలైయ్యాయి. అయితే మూగ్దంకు ఎక్కువ గాయాలు కావడంతో గ్రామస్తులు ఇద్దరి తాండూరు జిల్లా దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు.

## మునిసిపల్ ఉద్యోగుల నిరసన




పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

తాండూరు, ఆగస్టు 23: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి మున్సిపల్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులు నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు రాములు, నర్మద, యాదగిరి, కపిల్, నగేందర్, విఠల్ ఉన్నారు.

## క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించాలి



బొంరాస్‌పేట, ఆగస్టు 23 : తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించాలని ఫిజియోథెరపిస్టు డాక్టర్ మల్లేశం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిజియోథెరపీ చేసే విధానంపై తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఇంటివద్ద రోజూ ఫిజియోథెరపీ చేయడం వల్ల ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీ టీచర్ వేణుగోపాల్, సీఆర్‌పి శంకరయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ మనోజ్

పెద్దేముల్, ఆగస్టు 23: విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి కష్టపడి చదువుకోవాలని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ మనోజ్,మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెంటల్ అండ్ హెల్త్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు అనవసరమైన విషయాలను మైండ్‌లో పెట్టుకొని వత్తిడికి గురికారాదని, చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రియా, కృష్ణకాంత్, ఏఎన్ఎం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి

## వాలీబాల్ టోర్నీ

బంట్వారం(కోట్‌పల్లి), అగస్టు 23 : కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం నుంచి ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టొర్నమెంట్ నిర్వహి స్తున్నట్లు నాగ్‌సాన్‌పల్లి అంబేద్కర్ యువ జన సంఘం సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగ్‌సాన్‌పల్లి పాఠశాల ఆవరణలో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో పాల్గొనే జట్లు తమ పేర్లను 9701677668, 798 1003566 నంబర్‌లకు ఫోన్ చేసి, నమో దు చేసుకోవాలని చెప్పారు. ఈ పోటీలో విజేతలైన వారికి మొదటి బహుమతి రూ 10వేలతో పాటు షీల్డ్, రన్నర్ విజేతలకు రూ 5వేలు, షీల్డ్‌ను బహూకరిస్తారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**KIDNY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT- 332617

**PLOT FOR SALE**
★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PUBLIC NOTICE**

To whomsoever it may concerned.
The general public are hereby informed that my client company i.e., M/s. TeamTech Formwork Solutions Pvt Ltd has entered into an agreement of sale with Mr. Thadi Ram Kumar Reddy S/o T Venkat Reddy, aged about 55 years, Occupation: Business, R/o 8-2-293/82/HE/38/1, Flat No.8, Parnasala, Huda Enclave, Jubileehills, Hyderabad, Telangana – 500033 by paying substantial sale consideration amount for purchasing of agriculture dry Land admeasuring an extent of Ac.01-14 Gts in Survey no. 159/అ2, an extent of Ac. 00-16 Gts in Survey no. 159/ఆ2, an extent of Ac.01-14 Gts in Survey no. 159/ఇ2, an extent of Ac.01-00 Gts in Survey nos. 159/ఈ, totally land to an extent of Ac.04-04 Gts., situated in Chippalapalle Village, Kandukur Mandal, Ranga Reddy District , Telangana. In case anybody has got any right or claim over the said land or objection of whatever nature to the proposed sale transaction or any alienations on this property/mortgages may contact the undersigned with their claims/objections if any with supporting material/original documents within Ten days from the date of this publication otherwise, my client shall proceed with execution of registered sale deed in favour of M/s. TeamTech Formwork Solutions Pvt Ltd with the above named person treating the said land is free from third party claims and objections. Any claim or objection raised thereafter shall not be binding on my client.

Sd/-
D Abhilash, Advocate
11-12-10, G2, First Floor, Vijayas Enclave, Road No.1, RK Puram, Kothapet, Hyderabad, Telangana - 500035 Phone: 9494447541

## అలరించిన ఒగ్గు కళాప్రదర్శన



కళాకారులను అభినందిస్తున్న మంత్రులు

బొంరాస్‌పేట, ఆగస్టు 23: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో శుక్రవారం ఉత్తరాంధ్ర జానపద జాతరను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరపున ఒగ్గుడోలు విన్యాసాల ప్రదర్శన తెలుగు ప్రజలను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి కందుల దుర్గేశ్, ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి పాల్గొని ఒగ్గు కళాకారులను అభినందించారు. తెలంగాణ నుంచి 20 మంది ఒగ్గు కళాకారులు ప్రదర్శనలో పాల్గొనగా వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం నాందార్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున ఒగ్గు కళా సేవా సమితి కళాకారులు 15 మంది పాల్గొన్నారు. తమకు ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కల్పించిన రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణకు, ఉస్తాద్ ఒగ్గురవికి కళాకారులు బీరప్ప తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



వికారాబాద్, ఆగస్టు 23: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం వికారా బాద్ పట్టణంలోని శ్రీ బుగ్గరామలింగేశ్వర దేవాలయంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబితానంద్ పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమెతో పాటు మహిళా కౌన్సిలర్లు పావనీ చంద్రశేఖర్, సంతోషానర్సింహులు, రాజ్యలక్ష్మీ రమణ, దమయంతి వెంకటేశ్, అనితాఅనంతయ్య పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

పెద్దేముల్, ఆగస్టు 23 : మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం ఓ ఇసుక లోడ్ ఉన్న ట్రాక్టర్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా విధుల్లో ఉన్న స్థానిక పోలీసులు ఆ ట్రాక్టర్‌ను ఆపి విచారించగా డ్రైవర్ సయ్యద్ సయిద్ ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తెలిపారు. ఆ ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యల కోసం పెద్దేముల్ మండల తహసీల్దార్‌కు అప్పగించినట్లు పెద్దేముల్ ఎస్ఐ కె.గిరి వెల్లడించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962